

నిమజ్జనానికి తరలిన దుర్గామాత ప్రతిమలు

రామారెడ్డి, అక్టోబరు 13: రామారెడ్డి మండల కేంద్రంతో పాటు రెడ్డిపేట, పోసానిపేట, మద్దికుంట తదితర గ్రామాలలో శని, ఆదివారాలలో దుర్గామాత ప్రతిమలకు మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు దేవీ విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేసిన భక్తులు ఆదివారం దుర్గామాత విగ్రహాలను సమీపంలోని చెరువులు, వాగుల వద్ద నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

సోయా కొనుగోళ్లు షురూ!



సోయా కొనుగోళ్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

» జిల్లాలో ప్రారంభమైన సోయా కేంద్రాలు » మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో 7 కేంద్రాలు ఏర్పాటు » 12వేల మెట్రిక్ టన్నుల సోయా కొనుగోళ్ల లక్ష్యం

» ఎకరాకు ఆరు క్వింటాళ్లు కొనుగోలు చేయాలని నిబంధన » బహిరంగ మార్కెట్‌లో మద్దతు ధర కంటే తక్కువకే కొనుగోలు చేస్తున్న దళారులు

» సోయా పంటను మొత్తం కొనుగోలు చేయాలని రైతుల డిమాండ్ » జిల్లావ్యాప్తంగా 81వేల మెట్రిక్ టన్నులలో సోయా దిగుబడులు

కామారెడ్డి, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఈ సీజన్‌లో సోయా విస్తరంగానే సాగైంది. రైతులు వేల ఎకరాల్లో పంటను సాగు చేశారు. పంట బాగుండడంతో దిగుబడులు కూడా ఆస్థాయిలోనే వస్తున్నాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం సైతం మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తోంది. ఇప్పటికే జిల్లాలో కొనుగోలు కేంద్రాలకై మార్క్‌ఫెడ్ ప్రణాళికను రూపొందించి ఒక్కొక్కటిగా కేంద్రాలనుప్రారంభిస్తున్నారు. జిల్లావ్యాప్తంగా ఏడు సోయా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేయనున్నారు. జిల్లావ్యాప్తంగా 81వేల మెట్రిక్ టన్నులకు పైగా సోయా దిగుబడులు రానున్నాయి. కానీ మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో 12వేల మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. బహిరంగ మార్కెట్‌లో సోయా ధర మద్దతు ధర కంటే తక్కువగా దళారులు కొనుగోలు చేస్తున్నారు. దీంతో నష్టపోతున్నామని సోయా పంటను మాత్రం ఎలాంటి నిబంధనలు లేకుండా ప్రభుత్వమే కొనుగోలుచేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

94వేల ఎకరాలలో సోయా సాగు

జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, జుక్కల్, బాన్సువాడ నియోజకవర్గాల పరిధిలో వేల ఎకరాలలోనే సోయా పంట సాగైంది. ఈ సీజన్‌లో రైతులు పత్తి, మొక్కజొన్న పంటల నుంచి సోయా వైపు మళ్లారు. ప్రధానంగా జుక్కల్, బిచ్కుంద, మద్నూర్, పెద్దకొడప్‌గల్, తాడ్వాయి, రాజంపేట, సదాశివనగర్, గాంధారి తదితర మండలాల్లో వేల ఎకరాలలో రైతులు సోయా పంటను సాగుచేశారు. జిల్లావ్యాప్తంగా ఈ వర్షాకాలం సీజన్‌లో 94వేల ఎకరాలకు పైగా సోయా పంట సాగైంది. వర్షాలు సమృద్ధిగా కురువడంతో సోయా పంట బాగానే ఉందని దిగుబడులు సైతం ఎక్కువగానే వస్తున్నట్లు రైతులు చెబుతున్నారు. 81,915 మెట్రిక్ టన్నులలో సోయా దిగుబడులు వస్తాయని అధికారులు అంచనా వేశారు. ఎకరాన 7 నుంచి 8 క్వింటాళ్ల వరకు దిగుబడులు వస్తున్నట్లు వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో సోయా కొనుగోళ్లను చేపడుతున్నారు. జిల్లావ్యాప్తంగా 7 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. ఇప్పటికే మద్నూర్ మార్కెట్ యార్డ్‌లో కొనుగోలు కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు ప్రారంభించారు. మద్నూర్‌తో పాటు బిచ్కుంద, పిట్లం, జుక్కల్ ప్రాంతాలలోను కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ప్రభుత్వ మద్దతు ధర క్వింటాకు రూ. 4892 ఉంది. మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో 12వేల మెట్రిక్ టన్నుల సోయా కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటికే రైతులు పంటను నూర్పుడిచేసి సోయాను మార్కెట్‌కు తరలిస్తున్నారు. దసరా తర్వాత సోయా కేంద్రాలకు భారీగా తరలివచ్చే అవకాశం ఉంది.

ఎకరాకు 6 క్వింటాళ్లు మాత్రమే..

ఈ వర్షాకాలం సీజన్‌లో చాలామంది రైతులు పత్తి, మొక్కజొన్న నుంచి సోయాపంటవైపు మొగ్గుచూపారు. దీంతో 94 వేల ఎకరాలలో సోయాపంట సాగైంది. కాలం మంచిగా కావడంతో సోయాపంట సైతం బాగానే ఉందని ఎకరాకు 7 నుంచి 8 క్వింటాళ్ల వరకు దిగుబడులు వస్తున్నాయని రైతులతోపాటు వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. అయితే ప్రభుత్వనిబంధనల ప్రకారం మార్క్‌ఫెడ్ ఎకరాకు 6 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేయాలని నిర్ణయించింది. దీంతో జిల్లావ్యాప్తంగా 12వేల మెట్రిక్‌టన్నులు మాత్రమే మార్క్‌ఫెడ్ కొనుగోలు చేయనుంది. ప్రభుత్వ మద్దతు ధర క్వింటాకు రూ. 4892 ఉంది. మార్క్‌ఫెడ్ ఏర్పాటుచేసిన కేంద్రాలలో విక్రయిస్తేనే ఈ మద్దతు ధర లభించనుంది. అయితేకేంద్రాల్లో మాశ్చర్, పరిమితి కొనుగోలు, నాణ్యమైన పంట కొనుగోలు చేస్తేనే ఈ మద్దతు ధర లభించనుంది. బహిరంగ మార్కెట్‌లో క్వింటా ధర రూ.4500 మాత్రమే పలుకుతోంది. దీంతో బహిరంగ మార్కెట్‌లో రైతులు పంటను విక్రయిస్తే సుమారు రూ.400 వరకు క్వింటాకు నష్టపోతున్నారు. పంటను ప్రభుత్వమే పూర్తిగా కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.





పట్టణంలోని రాజనగర్‌లో రావణదహనం చేస్తున్న దృశ్యం



ఎస్పీ కార్యాలయంలో ఆయుధపూజ చేస్తున్న సింధూశర్మ

ఘనంగా దసరా ఉత్సవాలు

• ఈ సంవత్సరం జోష్‌గా ఉత్సవాలు • జమ్మిచెట్టుకు పూజలు, పలుచోట్ల రావణదహనాలు

• బతుకమ్మ, దసరా పండుగలకు పెరిగిన ఆర్టీసీ ఆదాయం • నిమజ్జనానికి తరలిన దుర్గమాత అమ్మవారు

కామారెడ్డి టౌన్, అక్టోబరు 13: దసరా అంటేనే సరికొత్త సందడి.. కొత్త బట్టలు, పిండివంటలు, కుటుంబసభ్యులు ఒక్కచోట చేరితే ఆ జోష్ వేరే ఉంటుంది. ఈ ఏడాది కొద్దిగా కొనుగోళ్లు పెరిగినా ప్రతీ దసరాలా వ్యాపారం లేదని వ్యాపారస్తులు పేర్కొంటున్నారు. వస్త్రవ్యాపారంతోపాటు బంగారం వ్యాపారం సైతం అంతంత మాత్రంగానే ఉంది. ముఖ్యంగా కూరగాయల ధరలు రెట్టింపయ్యాయి. మార్కెట్‌లో ఏ రకం కూరగాయలు చూసినా రూ.80 నుంచి 100 వరకూ విక్రయిస్తున్నారు. మార్కెట్‌లో నిత్యావసర వస్తువులు, పప్పుదినుసుల ధరలు సైతం పెరిగాయి. పెరిగిన ధరలతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు కొనలేని పరిస్థితి ఉందని పేర్కొంటున్నారు. పెరిగిన ధరల మూలంగా పండుగను గతంలోకంటే అంతంతమాత్రంగానే పండుగలు జరుపుకున్నట్లు పలువురు పేర్కొన్నారు. కాగా అన్ని ఆలయాల వద్ద వాహన పూజలు నిర్వహించారు. అన్ని మండలాల్లో వరి గోలలు, బంగారం ఆకులు తీసుకుని వచ్చి గ్రామాల్లోని హనుమాన్ మందిరాలలో, గ్రామ దేవతల వద్ద ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

• బస్సుల్లో రద్దీ

పండుగకు ఐదు రోజుల ముందు నుంచి ప్రయణాలు మొదలయ్యాయి. దూరప్రాంతాల్లో ఉంటున్న వారు స్వస్థలాలకు రావడం కనిపించింది. హైదరాబాద్, ఇతర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న వారితో ఆర్టీసీ బస్సుల్లో రద్దీ కనిపించింది. దసరా,బతుకమ్మ పండుగలను పురస్కరించుకుని ఆర్టీసీ ఆదాయం బాగానే ఉన్నట్లు తెలుస్తోంది.

• అన్ని మండలాల్లో సంబరాలు

దసరా ఉత్సవాల్లో భాగంగా ఆదివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పంచముఖి హనుమాన్ ఆలయం, విద్యానగర్ సాయిబాబా ఆలయం, శివాలయం, హౌసింగ్‌బోర్డు కాలనీలోని సంకష్టహర గణపతి ఆలయం,శారదాదేవి ఆలయం, ఎన్‌జీవోఎస్ కాలనీలోని సీతారామాంజనేయ ఆలయం, వివేకానంద కాలనీ, శ్రీరాంనగర్ కాలనీ, అశోక్‌నగర్ కాలనీ, వికాస్‌నగర్ కాలనీ, ధర్మశాల, అయ్యప్పఆలయం, కన్యకపరమేశ్వరీ ఆలయం, రేణుక ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు జంబికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పంపిణీ చేశారు. భక్తులు జంబీని తీసుకొని ఒకరికొకరు పంచుకోని ఆలింగనం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కామారెడ్డి శివారులో పాలపిట్ట ప్రదర్శనను వీక్షించారు. ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ సింధూశర్మ పోలీసు సిబ్బంది, కుటుంబ సభ్యులతో కలిసి ఆయుదపూజ నిర్వహించారు. ప్రభుత్వ సలహదారుడు షబ్బీర్‌అలీకి మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్‌రెడ్డితోపాటు ఆయా నాయకులు ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్‌అలీని కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే గంపగోవర్ధన్ కొంపల్లిలోని తన నివాసంలో జంబిచెట్టుకు పూజలు నిర్వహించారు. కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డికి పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. గర్గుల్, రాజనగర్, క్యాసంపల్లిలో రావణ దహన కార్యక్రమం చేపట్టారు.రామారెడ్డి మండలం రెడ్డిపేటలో జెండా పండుగతో పాటు రావణదహన కార్యక్రమం చేపట్టారు. బిచ్కుంద మండలంలో జంబి ఆకులను స్నేహితులకు, బంధువులకు, కుటుంబీకులకు పంచుతూ సంబరాలు జరుపుకున్నారు. కమ్మరి చెరువు ట్యాంక్‌బండ్‌పై రావణసురిని భారీ కటౌట్ ఏర్పాటుచేసి బండాయప్ప స్వామి మఠాధిపతి సోమలింగ శివాచార్యులు రావణదహనం చేశారు. రాజంపేట మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. రావణ దహన కార్యక్రమాలు నిర్వహించారు.
మాచారెడ్డి మండలంలోని అన్ని గ్రామాలలో జంబి చెట్టుకు పూజలు నిర్వహించి ఒక్కరికొక్కరు పంచు కుంటూ శుభాకాంక్షలు తెలుపుకు న్నారు. చుక్కపూర్ గ్రామంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద భక్తులు సందడి నెలకొంది.

• నిమజ్జనానికి తరలిన అమ్మవారు

నవరాత్రులు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిస్తు పూజలు అందుకున్న అమ్మవారు నిమజ్జనానికి తరలింది.కామారెడ్డి జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని ఆయా మండల కేంద్రాల్లో, గ్రామగ్రామన దుర్గామాతను ప్రతిష్ఠించి నిష్ఠతో పూజలు నిర్వహించడంతో పాటు రాత్రి సమయంలో దాండియా ఆడుతూ ప్రజలు సంబురంగా గడిపారు. ఆదివారం చివరిరోజు కావడంతో పలు యువజన సంఘాలు వినాయక చవితి మాదిరి అమ్మవారిని బ్యాండ్, డప్పు వాయిద్యాలతో నిమజ్జనానికి తరలించారు.



షబ్బీర్‌అలీకి దసరా శుభాకాంక్షలు తెలుపుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్



కొంపల్లిలో జంబి చెట్టు వద్ద పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే గంపగోవర్ధన్

నాగన్న బావిని

పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతా

● ప్రాచీన కట్టడాలను కాపాడడం ప్రతీ ఒక్కరి బాధ్యత: ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు

లింగంపేట, అక్టోబరు 13: లింగంపేట మండల కేంద్రంలోని చారిత్రక కట్టడం అయిన నాగన్న బావిని ప్రపంచ పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దుతానని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు. ఆయన శనివారం దసరా పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి నాగన్న బావిని సందర్శించారు. బావి చరిత్రను ఎమ్మెల్యే తన కుటుంబీకులకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బావి వద్ద ఏర్పాటు చేసిన హైమాస్ లైట్లను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు పగుల గొట్టారని ఎంపీడీవో నరేష్ తెలియజేయగా.. వారిని గుర్తించి వారిపై క్రిమినల్ కేసులునమోదు చేయాలని ఎస్సైని ఆదేశించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నారాగౌడ్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ రాజు, నాయకులు అశోక్, ఎల్లమయ్య, రఫీక్, కౌడ రవిలతో పాటు నాయకులు ఉన్నారు.



బావి అందాలను తిలకిస్తున్న ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు

ఎమ్మెల్యేకు దసరా శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఎల్లారెడ్డి: విజయదశమి సందర్భంగా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావుకు ఎల్లారెడ్డి మున్సిపల్ మాజీ చైర్మన్ కుడుముల సత్యనారాయణ ఎమ్మెల్యే నివాసం వద్దకు వెళ్లి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు మాజీ జడ్పీటీసీ సామెల్, మాజీ సర్పంచ్ సాయిలు, సంజీవ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





మార్కెట్‌లో ధరల మంట

• పండుగ పూట అమాంతం పెరిగిన వంట నూనెల రేట్లు

• అదే దారిలో కూరగాయలు, నిత్యావసరాల ధరలు

• పేద, మధ్యతరగతి కుటుంబాలపై అదనపు భారం

కామారెడ్డి టౌన్, అక్టోబరు 13: పండుగ పూట జిల్లాలో నిత్యావసర ధరలు భగ్గుమన్నాయి. మంచి నూనెలతో పాటు బియ్యం, పప్పులు, కొబ్బరి, డ్రైఫ్రూట్స్, కూరగాయల రేట్లు వినియోగదారులకు చుక్కలు చూ పించాయి. అన్ని రకాల వంటనూనెల ధరలు ఒకే సారి 15 నుంచి 20శాతం పెరగడం ఆందోళన కలిగిస్తోంది. వంటనూనెలు లీటర్‌కు రూ.30 వరకు పెంచగా, బియ్యం క్వింటాకు రూ.300 వరకు పెరిగింది. అదే దారిలో కూరగాయల ధరలు ఆకాశన్నంటాయి. పండుగ సమయాలలో ఈ పెరుగుదల సామాన్య, మధ్యతరగతి ప్రజలకు భారంగా మారింది.

• పెరిగిన వంట నూనెలు

వంట నూనెలపై కేంద్రప్రభుత్వం దిగుబడి సుంకం 12.5 నుంచి 32.5 శాతానికి పెంచుతున్నట్లు గత నెలలో ప్రకటించింది. ఈ క్రమంలో మార్కెట్‌లో అన్ని రకాల వంటనూనెల ధరలు అమాంతం పెరిగాయి. మొన్నటివరకు మార్కెట్‌లో లీటర్ సన్‌ఫ్లవర్ ఆయిల్ రూ.110 ఉండగా ప్రస్తుతం రూ.140కి పెరిగింది. పామాయిల్ లీటర్ రూ.90 ఉండగా రూ.115కి, పల్లినూనె సైతం రూ.155 నుంచి రూ.160కి పెరిగింది. ఇక మధ్య తరగతి, ప్రతినెలా వేతనాలు తీసుకుని ప్రజలు వినియోగించే సన్నబియ్యం క్వింటాకు రూ.6వేలు ఉండగా రూ.7వేలకు చేరింది. అలాగే వెల్లుల్లి, ఉల్లిగడ్డల ధరలు సైతం భారీగా పెరిగాయి. కొబ్బరికాయాలు సైతం రూ.13 నుంచి రూ.20కి ,కుడుకలు కిలో రూ.80 వరకు పెరిగింది.

• భగ్గుమంటున్న కూరగాయల ధరలు

సామాన్యులకు అందుబాటులో ఉండే కూరగాయల ధరలు సైతం పెరగడం ఆందోళన కలిగిస్తోంది. నెల క్రితంతో పోలిస్తే ధరలు అమాంతం రెట్టింపయ్యాయి. జిల్లా కేంద్రంలోని మార్కెట్‌లో గత నెలల రూ.40 కిలో ఉన్న టమాట ప్రస్తుతం రూ.70 వరకు పలుకుతుంది. కిలో రూ.60 ఉన్న పచ్చిమిర్చి రూ.120కు చేరింది. ప్రజలు మార్కెట్‌కు వెళ్లాలంటే బెంబేలెత్తిపోతున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన రైతుకు గిట్టుబాటు ధర లభించక అప్పుల పాలవుతుంటే మరోవైపు వినియోగదారులు నిలువు దోపిడికి గురవుతున్నారు. రైతునుంచి వ్యాపారులు కొనుగోలుచేసే రేటుకు, బహిరంగ మార్కెట్‌లో విక్రయించే ధర కిలోకు ఏకంగా రూ.25 నుంచి రూ.35 వ్యత్యాసం కనిపిస్తోంది. స్థానికంగా కూరగాయలు సాగు ఎక్కువగా లేకపోవడం కూడా ధరల పెరుగుదలకు కారణమవుతోంది.




జిల్లాకేంద్రంలో కూరగాయలు విక్రయిస్తున్న వ్యాపారులు

ఈనెల 18న బ్రహ్మాండమైన విడుదల



NTR CINEMAS 9030161717

విజయదశమి శుభాకాంక్షలతో
SUPER HIT నేడే చూడండి



సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.15,2.15,6.15,9.15

GLOBAL CINEMAS RELEASE

"DAAVUDI" SONG HAS BEEN ADDED IN THEATERS WATCH @ENJOY

విజయదశమి శుభాకాంక్షలతో
విజయవంతమైన 3వ వారం
DEVARA THANDAVAM




సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.15,9.45

SVC శ్రీలక్ష్మి/ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.45,6.15,10.00
SVC శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.00,2.30,6.00,9.30
SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30
శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.45,6.30,10.15

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.00,2.00,5.25,7.55,11.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.45,12.50,4.00,7.30,10.40
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.10,4.35,11.00
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 1.20,7.45,11.20 4DX: 9.20,12.40,4.00,7.20,10.40
జిఎస్ఎమ్ - మదీనగూడ 11.40,3.20,7.00,10.40
నెక్లెస్ సత్య - కవాడిగూడ 11.30,3.10,6.50,10.30
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 11.30,3.10,6.50,10.30
మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.00,4.30,11.10
సినిపొలిస్ - బాలానగర్ 10.40,1.10,7.40
సినిపొలిస్ - చందానగర్ 12.40,4.10,7.40
సినీటౌన్ - మియాపూర్ 4.30,11.00
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 4.30,11.00

హిందీ వర్షన్
నెక్లెస్ సత్య - కవాడిగూడ 3.40pm
మంత్రామాల్ - అత్తాపూర్ 4.30pm
ఎం.పి మాల్ - కాచిగూడ 3.10pm
సుధా - కాటేదాన్ 11.00pm

విజయదశమి శుభాకాంక్షలతో
SUPER HIT నేడే చూడండి



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

విజయదశమి శుభాకాంక్షలతో
SUPER HIT నేడే చూడండి



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
సినీప్లెక్స్ - ఖైరతాబాద్ 1.15,6.30
స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,6.00
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.30,9.30
తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 1.25,5.20
టివోలి - సికింద్రాబాద్ 1.50,10.40
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,6.00
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 1.45,9.30
షా షహెన్‌షా - చింతల్ 2.30,9.30

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 2.50,5.00,8.30,11.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.55,1.15,4.25,7.25,10.20
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.00,7.50,11.00
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.15,1.30,4.45,8.00,11.00
జిఎస్ఎమ్ - మదీనగూడ 11.00,2.00,7.50,10.50
నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.10,1.10,7.20,10.20
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.00,4.30,10.40
మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.00,2.00,8.10
ఎంజిఆర్ సినీప్లెక్స్ - నారపల్లి 10.25,1.20,7.45
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 2.10,8.10
సినిపొలిస్ - బాలానగర్ 2.10,8.10
సినిపొలిస్ - చందానగర్ 2.10,11.00

అంతర్జాతీయ అథ్లెటిక్స్ పోటీల్లో జిల్లా విద్యుత్ ఉద్యోగుల ప్రతిభ

సుభాష్‌నగర్, అక్టోబరు 13: అంతర్జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో నిజామాబాద్ జిల్లా విద్యుత్ శాఖ ఉద్యోగులు తమ ప్రతిభనుచాటారు. 36వ ఓపెన్ మాస్టర్ అథ్లెటిక్స్ అంతర్జాతీయ పోటీలు అక్టోబర్ 12, 13 తేదీల్లో మలేషియా దేశంలోని కౌలాలంపూర్ నగరంలో జరిగాయి. ఈ పోటీలల్లో జిల్లాకు చెందిన ఉద్యోగులు గోపి, వాగ్మారే దినేష్ భారతదేశం తరఫున ప్రాతినిధ్యం వహించి పతకాలు సాధించారు. వ్యక్తిగత విభాగంలో వాగ్మారే దినేష్ ఉత్తమ ప్రతిభను కనబర్చి లాంగ్ జంప్‌లో బంగారు పతకం, ట్రిబుల్ జంప్‌లో వెండి పతకం సాధించారు. గోపి 35 సంవత్సరాల కేటగిరిలో 110 మీటర్ల పరుగుపందెంలో వెండి పతకం, లాంగ్ జంప్‌లో వెండి పతకం, ట్రిబుల్ జంప్‌లో కాంస్య పతకం సాధించారు. అంతేకాకుండా 1600 మీటర్ల రన్నింగ్ రిలే పోటీలలో పాకిస్తాన్ జట్టును ఓడించి రజక పతకం సాధించారు. పతకాలు సాధించడం పట్ల టిజిఎన్‌పిడిసిఎల్ ఎస్ఈ రవీందర్ హర్షం వ్యక్తం చేశారు.


ఈ నెల 18న బ్రహ్మాండమైన విడుదల



బిగ్‌బాష్ - హైటెక్‌సిటీ
పివిఆర్ - ఎర్రమంజిల్
పివిఆర్ - ముసారాంబాగ్
ప్రిస్టేజ్ మాల్ - గచ్చిబౌలి
అట్రియమ్ - గచ్చిబౌలి
ఎస్ఆర్ వోము - మల్లాపూర్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
ఎం.పి మాల్ - కాచిగూడ
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
విశ్వనాథ సత్యం - అమీర్‌పేట్
విశ్వనాథ సినీమార్ట్ - ఆర్.సి.పురం
సినీ ప్లానెట్ - కొంపల్లి
విశ్వనాథ సినీప్లెక్స్ - ఉప్పల్
విశ్వనాథ రాధిక - కాప్రా
ఎంట్రాప్ట్ మాల్ - అత్తాపూర్
ఎంజిఆర్ సినీప్లెక్స్ - నారపల్లి
ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి
శ్రీ కృష్ణమాల్ - సనత్‌నగర్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
షా షహెన్‌షా - చింతల్
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
మహాలక్ష్మి మల్టీప్లెక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

CITADEL CREATIONS THRU PARAMJYOTHI FILMS

ఈ నెల 18న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 8.00 am
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
మల్లిఖార్జున 70 ఎంఎం - కూకట్‌పల్లి 8.00 am

ఈనెల 18న బ్రహ్మాండమైన విడుదల
"యాక్షన్ కింగ్ అర్జున్" మరియు "జెడి చక్రవర్తి" కాంబినేషన్‌లో వస్తున్న "హై ఓల్టేజ్" యాక్షన్ ఎంటర్‌టైనర్



లక్ష్మీకళ సినీప్రైడ్ 70 - మూసాపేట్
విజయలక్ష్మి 70ఎంఎం - ఎల్.బి.నగర్

CONTACT: 9849703118

అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలి

● బోధన్ సబ్ కలెక్టర్ వికాస్


బోధన్‌లో శోభాయాత్ర ప్రారంభిస్తున్న సబ్‌కలెక్టర్


ఎడపల్లి దుర్గామాత శోభాయాత్రలో విన్యాసాలు చేస్తున్న కళాకారులు


మోస్రాలో శోభాయాత్ర దృశ్యం

బోధన్‌రూరల్,అక్టోబరు 13: అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో అన్నారు. ఆదివారం బోధన్ పట్టణంలోని ఏకచక్రేశ్వర శివాలయం వద్ద సార్వజనిక్ ఉత్సవ కమిటీ అమ్మవారి శోభాయాత్రను ప్రారంభించారు. వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శోభాయాత్రను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలన్నారు. సార్వజనిక్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడితో పాటు గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు గంగాధర్‌రావు పట్వారీ, సబ్ కలెక్టర్ దంపతులు, ఏసీపీ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ అంకు సంధ్యదాము, ఉత్సవ కమిటీ సభ్యులు, పట్టణ ప్రముఖులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్యాండ్‌భజా చప్పుళ్ల మధ్య అమ్మవారి శోభాయాత్ర ఘనంగా కొనసాగింది. శోభాయాత్రలో పట్టణ ప్రముఖులు శరత్ రెడ్డి, బీర్కూర్ బుజ్జి, పిట్ల సత్యం, శ్రీకాంత్ గౌడ్, తహసీల్దార్, ఆర్‌ఐలు, పట్టణ ప్రముఖులు, సార్వజనిక్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బోధన్‌రూరల్: బోధన్ పట్టణంలో అమ్మవారి నిమజ్జన శోభాయాత్ర ప్రశాంతంగా కొనసాగుతుంది. శివాలయం సార్వజనిక్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రారంభమైన శోభాయాత్ర ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర కొనసాగుతుంది.

మోస్రా: మండల కేంద్రంతో పాటు మండలంలోని గోవూర్, తిమ్మాపూర్ గ్రామాల్లో 9రోజులుగా కొలువున్న దుర్గామాతలను బాసర గోదావరి నది వద్ద నిమజ్జనానికి తరలించారు. అదే విధంగా మండలంలోని చింతకుంట గ్రామంలో నవరాత్రుల కొలువుంచి తొమ్మిది సంవత్సరాలు అవుతున్న సందర్భంగా తొమ్మిది రకాల విగ్రహాల అవతారంలలో దుర్గామాత కొలువుంచితొమ్మిది రోజులుగా నిత్య హోమం, ప్రత్యేక పూజలు చేశారు.

సిరికొండ: తొమ్మిదిరోజుల పాటు ఎంతో భక్తి శ్రద్ధలతో పూజించిన దుర్గామాతలను శనివారం, ఆదివారం మండలంలోని వివిధ గ్రామాల్లో భక్తులు ప్రశాంతంగా నిమజ్జనం చేశారు. సిరికొండలో పెద్దహనుమాన్ మందిరం వద్ద ఏర్పాటు చేసిన దుర్గామాత శోభాయాత్రలో కళాకారులు ప్రదర్శించిన విన్యాసాలు భక్తులు ఎంతో అకట్టుకున్నాయి.

కోటగిరి: దేవ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 9రోజులు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కోటగిరి, పొతంగల్ మండలాల్లో ఆదివారం దుర్గామాత శోభాయాత్ర సాగింది. శోభాయాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

ఎడపల్లి: దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని పలు గ్రామాలలో నెలకొల్పిన దుర్గామాతల శోభాయాత్రను ఆదివారం ఘనంగా నిర్వహించారు. 9 రోజులపాటు వివిధ రూపాలలో దుర్గామాతకు గ్రామ ప్రజలు పూజలు చేశారు.

ముప్కాల్: దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిష్ఠించిన దుర్గాదేవికి నిత్యపూజలు అందుకున్న దుర్గాదేవి ఆదివారం శోభాయాత్రగా కన్నుల పండుగగా నిర్వహించారు. బాల్కొండ టీజీఎండీసీ చైర్మన్ అనిల్ కోఆపరేటివ్ సొసైటీ యూనియన్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. కోలాటం, దండియా, డప్పుచప్పుళ్ళతో అమ్మవారి నిమజ్జనం చేశారు.

జక్రాన్‌పల్లి: మండలంలోని వివిధ గ్రామాల్లో దుర్గాదేవి శోభాయాత్రను మండపాల సభ్యులు, ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లో దుర్గాదేవి మండపాల్లో తొమ్మిది రోజుల పాటు దుర్గాదేవిలను ప్రతిష్ఠించి ప్రజలు, భక్తులు, ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

రెంజల్: మండలంలోని తాడ్‌బిలోలి, బోర్గాం, రెంజల్, నీలా, కందకుర్తి, దూపల్లి, కళ్యాపూర్, కూనేపల్లిలో నిమజ్జన శోభాయాత్ర ఘనంగా జరిగింది.

రుద్రూరు: రుద్రూరు మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో దుర్గామాత శోభాయాత్రను ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పోలీసుల బందోబస్తు మధ్య శోభాయాత్ర ప్రశాంతంగా జరిగింది. ఈ సందర్భంగా గ్రామ శివారులోని చెరువులలో నిమజ్జన ఉత్సవాలను నిర్వహించారు.ఈ శోభాయాత్రలో భక్తులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవీపేట: మండల కేంద్రంలో ఆదివారం రాత్రి దుర్గామాత శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 9రోజుల పాటు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం


సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఏర్గట్ల, అక్టోబరు 13: మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పదేళ్లలో ఇవ్వలేని డీఎస్సీ ఉద్యోగాలను నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని, దాని పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహిస్తున్నామన్నారు. బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారాలు మానుకొని ప్రభుత్వం చేస్తున్న జనరంజక పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లారు.ఈకార్యక్రమంలో బాల్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆడెం గంగాప్రసాద్, జిల్లా జనరల్ సెక్రెటరీ పెద్దిరెడ్డి రవి, మాజీ జడ్పీటీసీ గుల్లె రాజేశ్వర్, రేండ్ల రాజారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రేండ్లరమేష్, సంజీవ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

బైక్‌పై వచ్చి చైన్ స్నాచింగ్

● మూడు తులాల బంగారం అపహరణ

సుభాష్‌నగర్, అక్టోబరు 13: చైన్ స్నాచర్లు రెచ్చిపోతున్నారు. ఒంటరిగా వస్తున్న మహిళలను టార్గెట్‌గా చేసుకొని చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్నారు. నగరంలోని వినాయక్‌నగర్‌లో ఆదివారం ఉదయం గుర్తుతెలియని ముగ్గురు వ్యక్తులు బైక్‌పై వచ్చి ఒంటరిగా నడుచుకుంటూ వెళ్తున్న మహిళపై ఉన్న బంగారు చైన్‌ను లాక్కొని పారిపోయారు. బాధితురాలు నాల్గవ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఫిర్యాదు మేరకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. అక్కడ ఉన్న సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు.

ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డిని కలిసిన బీఆర్ఎస్ నాయకులు


ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డితో బీఆర్ఎస్ నాయకులు

ఏర్గట్ల, అక్టోబరు 13: మండలంలోని దోంచంద గ్రామానికి చెందిన బిఆర్ ఎస్ నాయకులు బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డిని ఆయన స్వగృహంలో కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి సందర్భంగా దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాళ్లరాంపూర్ పీఏసీఎస్ చైర్మన్ పెద్దకాపుల శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ గద్దె గంగాధర్, మాజీ ఉపసర్పంచ్ సోమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు రాజేందర్ శ్రీనివాస్, చంద్రశేఖర్‌లు పాల్గొన్నారు.

యంచ బీజాక్షర క్షేత్రాన్ని సందర్శించిన దిల్ రాజు


యజ్ఞం నిర్వహిస్తున్న దిల్ రాజు దంపతులు

నవీపేట,అక్టోబరు 13: మండలంలోని యంచలో బీజాక్షర క్షేత్రాన్ని ఆదివారం ప్రముఖ నిర్మాత దిల్ రాజు తన సతీమణి తేజస్విని, కుమారుడు అన్విలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా బీజాక్షర క్షేత్రంలో పూజలు, యజ్ఞం నిర్వహించారు. ఈ సందర్భంగా క్షేత్రం నిర్వాహకులు శ్రీ వేద విద్యానంద గిరి స్వామి ఆధ్వర్యంలో దిల్ రాజు దంపతులతో పాటు కుమారుడికి నాలుకపై బీజాక్షరాలు లిఖించారు. ఈ కార్యక్రమంలో యంచ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ కోటగిరి మండల కమిటీ ఎన్నిక

కోటగిరి,అక్టోబరు 13: పొతంగల్ మండల ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌చార్జి పోచీరాం అధ్యక్షతన మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వీరయ్య, ఉపాధ్యక్షులుగా గణేష్, యాదు, సాయిలు, లాలు, ప్రధాన కార్యదర్శిగా సంగయ్య, కార్యదర్శిగా వెంకటి, ప్రచార కార్యదర్శిగా శ్రీకాంత్, కోశాధికారిగా గంగారాం, స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షుడిగా హరిదాస్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు దావులయ్య, తదితరులు పాల్గొన్నారు.

తొమ్మిది రోజుల పాటు కొనసాగిన చండీయాగం


పూర్ణాహుతి చేసిన దృశ్యం

నిజామాబాద్ కల్చరల్, అక్టోబరు 13: దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో తొమ్మిదిరోజుల పాటు నిర్వహించిన చండీహోమం, పూర్ణాహుతిని శనివారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. నగరంలోని గాయత్రీనగర్‌లోని గాయత్రీ దేవాలయంలో నెలకొల్పిన దేవిమాత మండపంలో తొమ్మిదిరోజుల పాటు చండీహోమాన్ని జరిపారు. చివరి రోజున వేదపండితుల వేదమంత్రాలతో పూర్ణాహుతి తంతును పూర్తి చేశారు. ఈసారి 27వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని అమ్మవారిని మంటప నిర్వహకులు శ్రీకమలాత్మిక, శ్రీమాతంగి, శ్రీబగళాముఖి, శ్రీధూమావతి, శ్రీచిన్నమస్త, శ్రీభైరవి, శ్రీశోడశీ, శ్రీకాళికాదేవి, శ్రీతారాదేవి తొమ్మిది రూపాల్లో అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హోమంలో అమ్మవారితో పాటు గణపతి, బాలగణపతి రూపాల్లో భక్తులు దర్శించుకొని పర్వశించిపోయారు.

● అమ్మవారి లడ్డూకు భక్తుల పోటీ

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో తొమ్మిది రోజుల పాటు అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించిన భక్తులు లడ్డూను దక్కించుకోవడానికి పోటీ పడ్డారు. అమ్మవారి చేతులోని లడ్డూను దక్కించుకోవడం అదృష్టంగా భావించిన భక్తులు వేలంపాట ద్వారా లడ్డూను అధిక ధరను పాడి సొంతం చేసుకు న్నారు. పలు ప్రాంతాల్లో లడ్డూను లక్కీడిప్ ద్వారా మంటప నిర్వహకులు భక్తులకు అందజేశారు. జిల్లా కేంద్రంలోని చంద్రనగర్‌లోని దేవిమాత కమిటీ ఆధ్వర్యంలో లక్కీడ్రా ద్వారా కంచర్ల సంతోష్‌కుమార్ లడ్డూను దక్కించుకు న్నాడు.

● డిచ్‌పల్లిలో దుర్గామాతపల్లకి సేవ


డిచ్‌పల్లి, అక్టోబరు 13: మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన మండపాల్లో కొలువై తొమ్మిది రోజుల పాటు భక్తుల పూజలందుకున్న దుర్గామాత అమ్మవారు విగ్రహాలను ఆదివారం నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా నిర్వహకులు భవానీ మాలదారణ భక్తులు దుర్గామాత విగ్రహలతో ఘనంగా శోభాయాత్ర నిర్వహించారు. అందంగా అలంకరించిన ప్రత్యేకమైన వాహనాల్లో బాసర నదిలో నిమజ్జనంకు విగ్రహలను తరలించారు.

గుండా మల్లేష్ ఆశయ సాధనకు కృషి చేయాలి

కోటగిరి,అక్టోబరు 13: అమరజీవి కామ్రేడ్ గుండా మల్లేష్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాల్సి అవసరం ఎంతైనా ఉందని సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ పేర్కొన్నారు. కోటగిరి మండల కేంద్రంలో అమరజీవి కామ్రేడ్ గుండా మల్లేష్ 4వ వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. మాట్లాడుతూ అమరజీవి కామ్రేడ్ గుండా మల్లేష్ సింగరేని కార్మిక పక్షపాతగా ఉంటూ ఐదుసార్లు శాసన సభ్యులుగా ఎన్నికై అసెంబ్లీలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఓమయ్య, విఠల్ గౌడ్, గంగాధర్, రాములు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో ఒకరి మృతి

నవీపేట,అక్టోబరు 13: మండల కేంద్రానికి చెందిన కొలాస సంజీవ్ కుమార్(50)అనే వ్యక్తి అనుమానాస్పదస్థితిలో మృతి చెందాడు.ఎస్ఐ వినయ్, స్థానికులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. శనివారం రాత్రి కుటుంబ సభ్యులతో కలిసి దసరా పండుగ జరుపుకుని రాత్రి 9:30గంటల సమయంలో బయటకు వెళ్లిన సంజీవ్ కుమార్ తిరిగి ఇంటికి చేరుకోలేదు. ఆదివారం ఉదయం సుమారు 10గంటల సమయంలో సంజీవ్ కుమార్ నవీపేటలోని శివాజీ చౌక్ సమీపంలోని కందకుర్తి రోడ్డు వెళ్లే దారిలో కల్వర్టు కింద మృతదేహం లభ్యమైంది. అదే రాత్రి సమీపంలో ఉన్న వెంచర్ స్థలంలో మిత్రులతో కలిసి మద్యం సేవించి ఉంటాడని అనుమానిస్తున్నారు. మృతుడికి భార్య సుమలత, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సంఘటన స్థలాన్ని నిజామాబాద్ నార్త్ రూరల్ సీఐ సతీష్ కుమార్ పరిశీలించారు. డాగ్‌స్క్వాడ్ సిబ్బంది సంఘటన స్థలంలో ఆధారాలు సేకరించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.



కామారెడ్డిలో పండుగ పూట విషాదం

● ఒకే కుటుంబంలో ముగ్గురి మృతి ● ఇద్దరు కుమారులను బావిలో తోసి తాను దూకేసిన తండ్రి ● దసరా రోజు రాత్రి ఘటన


మృతిచెందిన శ్రీనివాస్‌రెడ్డి, అనిరుద్‌రెడ్డి, విగ్నేష్‌రెడ్డి


రోధిస్తున్న కుటుంబీకులు, బంధువులు

తాడ్వాయి, అక్టోబరు 13: దసరా పండుగ రోజు అందరూ సంతోషంగా గడుపుతుంటే కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలంలోని నందివాడ గ్రామంలో ఓ ఘటనతో ఆ గ్రామమంతా కన్నీరుమున్నీరైంది. ఇద్దరు పిల్లలను వ్యవసాయ బావిలో తోసేసి తండ్రి కూడా అదే బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన కలకలం రేపింది. గ్రామస్థులు, పోలీసులు తెలిపిన కథనం ప్రకారం.. మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా నాయగావ్ గ్రామానికి చెందిన శ్రీనివాస్‌రెడ్డి (36) 12 సంవత్సరాల కిందట తాడ్వాయి మండలం నందివాడ గ్రామానికి చెందిన చిట్టెపు గుండారెడ్డి సుగుణవ కూతురు అపర్ణను వివాహం చేసుకుని ఇల్లరికం వచ్చాడు. నందివాడలోనే భార్యతో పాటు మామ, అత్తలతో కలిసి ఉంటున్నాడు. గత కొన్నిరోజులుగా వీరి కుటుంబంలోని భార్య, అత్తమామలతో విభేదాలు తలెత్తుతూ వచ్చాయి. 'నువ్వు ఇల్లరికం వచ్చావ్' అంటూ అత్తమామ, భార్య పెత్తనం పెరగడంతో ఆయనను మరింత మనస్థాపానికి గురి చేసింది. దీంతో గత 6 నెలల నుంచి శ్రీనివాస్ రెడ్డి వేరుగా ఉంటున్నాడ ని స్థానికులు పేర్కొంటున్నారు. అంతేకాకుండా క్రికెట్ బెట్టింగ్, జూదానికి అలవాటు పడి సుమారు రూ.లక్ష వరకు శ్రీనివాస్ రెడ్డి అప్పు చేసినట్లు తెలిసింది. ఇలా కుటుంబ కలహాలు, అప్పులు పెరగడంతో తీవ్ర మనోవేదనకు గురై తనతోపాటు కుటుంబమే ఉండవద్దని ఆలోచనతో తన కుమారులైన విగ్నేష్ రెడ్డి (4), అనిరుద్ రెడ్డి (6)లను శనివారం రాత్రి దసరా పండుగ సందర్భంగా బంధువులకు జంబి పెడుతానని కుమారులతో కలిసి బయలుదేరి వెళ్లాడు. రాత్రి ఇంటికి రాకపోగా వ్యవసాయ భూమి పక్కన ఉన్న బావిలో ఇద్దరు పిల్లలను తోసి హత్య చేసి తాను సైతం బావిలో బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆదివారం తెల్లవారుజామున ఇద్దరు పిల్లల శవాలు బయటకు తేలడంతో స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. ఆ తర్వాత శ్రీనివాస్‌రెడ్డి మృతదేహం కూడా బయటపడడంతో పిల్లలను చంపి తాను ఆత్మహత్యచేసుకుని ఉంటాడని గ్రామస్తులు పేర్కొంటున్నారు. దీంతో సంఘటన స్థలానికి ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసులు, ఎస్ఐ వెంకటేశ్వర్లు వచ్చి శవాలను పరిశీలించి వివరాలు సేకరించారు. స్థానికంగానే పంచనామా నిర్వహించి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి పంపించారు. మృతుని శ్రీనివాస్‌రెడ్డి, ఇద్దరు కూమారుల మృతి పై సమగ్ర విచారణ జరుపుతామని డీఎస్పీ తెలిపారు. భార్య అపర్ణ ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసునమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులుతెలిపారు.దసరా పండుగ తెల్లవారే ఈ సంఘటన చోటు చేసుకోవడంతో గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. రోజు కేరింతలు కొడుతూ ఆడుకునే పిల్లలు శవాలుగా మారడంతో కుటుంబీకులు, బంధువులు చుట్టుపక్కల వారు కన్నీరు మున్నీరు అయ్యారు.

బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ఆర్థికసాయం

కమ్మర్‌పల్లి, అక్టోబరు 13: మండంలోని హసపాకొత్తూర్ గ్రామానికి చెందిన బోరిగం గంగధర్ ఇటీవల అనారోగ్యంతో మరణించగ బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ముత్యాల సునీల్ కుమార్, రాష్ట్ర సహకార చైర్మన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి తలా 5వేల రూపాయల చొప్పున బాధిత కుటుంబసభ్యులకు ఆర్థికసాయం ప్రకటించగా స్థానిక కాంగ్రెస్ నాయకులు ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ నాయకుడు పడిగెల ప్రవీణ్, జిల్లా మైనారిటి నాయకుడు అబ్దుల్ రఫీ, గ్రామ శాఖ అధ్యక్షుడు రేవంతి గంగాధర్, గోపిడి లింగారెడ్డి, ఏనుగు మనోహర్, శ్రీనివాస్, ఎడ్ల శ్రీకాంత్, బద్దం రవి, మోహన్ నాయక్, మహేందర్, శ్రీధర్,ముత్తన్న, ధర్మయ్య, నర్సయ్య , సృజన్, మేకల క్రాంతి, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి..

భిక్కనూరు, అక్టోబరు 13: మండలంలోని కంచర్ల గ్రామానికి చెందిన మంగలి నారాయణ గత నెలలో రోడ్డుప్రమాదంలో మృతిచెందాడు. ఈ మేరకు మృతుడి కుటుంబం నిరుపేద కుటుంబం కావడంతో ఆదివారం గ్రామానికి చెందిన రుద్రసేన ఫ్రెండ్స్ యూత్ క్లబ్ సభ్యులు రూ.12వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఫ్రేండ్ యూత్ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ రుద్రసేన ఫ్రేండ్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను నిర్వహించనున్నామని, గ్రా మంలోని నిరుపేదలకు తాము తోడుగా నిలుస్తామన్నారు. ఈ కార్య క్రమంలో క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

వేల్పూర్, అక్టోబరు13: వేల్పూర్ మండలం మోతె గ్రామానికి చెందిన మాజీజడ్పీటీసీ వసంత్‌గౌడ్ తండ్రి గంగాగౌడ్ రెండు రోజుల క్రితం మరణించారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ఆదివారం మండలంలోని మోతెలోని వారి ఇంటికి వెళ్ళి కుటుంబసభ్యులను పరామర్శించి. ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

బాధిత కుటుంబాన్ని..

భీమ్‌గల్‌రూరల్, అక్టోబరు 13: మండలంలోని మెండోర గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పోశన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొన్కంటి నర్సయ్య, మాజీ ఎంపీపీ అర్మూర్ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ చైర్మన్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

రెంజల్,అక్టోబరు 13: జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా ఎంపికైన అంతిరెడ్డి రాజిరెడ్డిని ఆదివారం ఆయన గృహంలో రెంజల్ మాజీ జడ్పీటీసీ నాగభూషణం రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుర్మె శ్రీనివాస్ శాలువ పూలమాలతో ఘనంగా సత్కరించారు. ప్రతి మండలాన్ని క్లస్టర్‌గా విభజించి గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.



బస్వాపూర్ ప్రభుత్వ పాఠశాలలో

గుర్తుతెలియని వ్యక్తుల హల్‌చల్

- తలుపులు, కిటికీలు, ఫర్నిచర్ ధ్వంసం
- చర్యలు తీసుకోవాలని గ్రామస్థుల డిమాండ్


బస్వాపూర్‌లో పాఠశాల తలుపులు ధ్వంసం చేసిన దృశ్యం


పాఠశాల కిటికీలు పగులగొట్టిన దృశ్యం

భిక్కనూరు, అక్టోబరు 13: భిక్కనూరు మండలంలోని బస్వాపూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో గుర్తుతెలియని వ్యక్తులు శనివారం రాత్రి హల్‌చల్ చేశారు. పాఠశాల గది తాళాలను పగులగొట్టి లోనికి చొరబడి కిటికీలను, తలుపులను, భోజనశాలలో ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారు. ఆదివారం ఉదయం ఈ విషయాన్ని గమనించి పాఠశాల ఉపాధ్యాయులకు, పోలీసులకు సమాచారం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ గ్రామంలో దసరా పండుగ వేడుకల్లో ప్రజలందరూ నిమగ్నమైన వేళ గుర్తుతెలియని వారు పాఠశాలలోకి చొరబడి పాఠశాల గదుల కిటికీ అద్దాలు, తలుపులు, ఫర్నిచర్‌ను ద్వంసం చేశారు. పాఠశాలను ఇటీవలే మాజీ ఎమ్మెల్యే గంపగోవర్దన్ సహకారంతో అభివృద్ధి చేసుకోవడం జరిగిందని, పాఠశాల ఆస్థిని ధ్వంసం చేసిన వారిని గుర్తించి పోలీసులు కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లకు సన్మానం

ఆర్మూర్‌రూరల్, అక్టోబరు 13: ఇటీవల నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లుగా ఎన్నికైన వెంకటేశ్వర్‌రావు, పెంట ఇంద్రు డులను ఆదివారం ఆర్మూర్ పీవీఆర్ భవన్‌లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వినయ్‌కుమార్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తులను నిజామాబాద్ మార్కెట్ కమిటీకి తరలించిన సందర్భంలో రైతుల సమస్యలను పరిష్క రిస్తూ రైతులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాలని సూ చించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేగం గంగారెడ్డి, పిప్పెర సా యారెడ్డి, ఆర్మూర్ పట్టణ అధ్యక్షుడు సాయిబాబాగౌడ్, పండిత్‌పవన్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో యువకుడి మృతి

మాచారెడ్డి, అక్టోబరు 13: మండలంలోని బండరామేశ్వర్‌పల్లి గ్రామానికి చెందిన షినిగిరి రాజేష్(17) మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. శనివారం సాయంత్రం వ్యవసాయ పొలం వద్దకు కోతుల ను వెళ్లగొట్టడానికి వెళ్లి వాటిని తరుముతుండగా వరి పొలంలో ఉన్న 11 కేవీ విద్యుత్ తీగ ప్రమాదవశాత్తు కట్టెకు తగిలి రాజేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని తండ్రి లక్ష్మీనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.


మృతిచెందిన రాజేష్

జిల్లాలో ఘనంగా విజయ దశమి వేడుకలు



భిక్కనూరులో ఏర్పాటు చేసిన రావణ ప్రతిమ



..రావణ దహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం



బిలాపూర్‌లో శమీ వృక్షాన్ని దర్శించుకునేందుకు వెళ్తున్న గ్రామస్థులు

కామారెడ్డి జిల్లాలోని అన్ని మండలాల్లో ప్రజలు విజయదశమి వేడుకలు ఘనంగా నిర్వహించారు

భిక్కనూరు, అక్టోబరు 13: భిక్కనూరు మండలంలోని అన్నిగ్రామాల ప్రజలు శనివారం దసరా పండుగను ఘనంగా ఆనందోత్సాహాల నడుమ జరుపుకున్నారు. ఉదయాన్నే నూతన వస్త్రాలను ధరించి శ్రీ సిద్ధరామేశ్వర ఆలయంతో పాటుగా మండలంలోని ఆయా గ్రామాల్లోని ఆలయాల వద్దకు వెళ్లె దర్శించుకుని వాహన పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సిద్ధరామేశ్వర ఆలయంతో పాటుగా మండలంలోని ఆలయాలు భక్తులత కిక్కిరిసిపోయాయి. సాయంత్రం ఆయాగ్రామాల్లో శమ్మి చెట్టుకు ఆయాగ్రామాల ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం పాలపిట్టను చూసి ఒకరినొకరు శమ్మి ఇచ్చుపుచ్చుకుని దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కాగా ఆయాగ్రామాల్లో రావణదహణ కార్యక్రమాన్ని నిర్వహించి పెద్దఎత్తున టపాసులు కాల్చి యువకులు డీజే సౌండ్స్ మద్య నృత్యాలు చేస్తూ ఆనందంగా గడిపారు. రాత్రి నిర్వహించిన దాండియా, కొలాటం కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

సదాశివనగర్: మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ప్రజలు కొత్త దుస్తులు ధరించి సాంప్రదాయ బద్దంగా పాలపిట్టను వీక్షించి జమ్మిచెట్టుకు పూజలు నిర్వహించి ఒకరికొక్కరు అందజేసుకుని ఆలింగనం చేసుకున్నారు. సదాశివనగర్ బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్కెస్ట్రా ప్రత్యేకంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ రంజిత్‌ను ఐక్యవేదిక ఆధ్వర్యంలో సన్మానించారు.

బిచ్కుంద : మండలంలోని అన్ని గ్రామాలలో విజయదశమి పండుగను ఘనంగా జరుపుకున్నారు. శనివారం విజయదశమి సందర్భంగా మండల కేంద్రం లోని మిని ట్యాంక్‌బండ్‌పై జంబి చెట్టుకు మఠాధిపతి సోమలింగశివాచార్యులు రావణ దహనం చేసి శుభాకాంక్షలు తెలిపారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరూ ఆనందంగా ఉండాలని పంటలు బాగా పండి రైతులు సంతోషంగా ఉండాలని ఆయన కోరారు. ఆదివారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే ప్రజలకు, కార్యకర్తలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. జంబి ఇచ్చిపుచ్చుకుంటూ ప్రజలు అలయ్‌బలయ్ ఇచ్చుకున్నారు.

లింగంపేట: మండలంలోని శనివారం దసరా ఉత్సవాలను ఘనంగా జరుపు కున్నారు. ఉదయం నుంచి భక్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామాలలో జమి వృక్షాన్ని దర్శించుకునేందుకు భాజా భజంత్రీలతో ఘనంగా వెళ్లారు. జమి వృక్షానికి పూజలు నిర్వహించి జమి ఆకులను దేవాలయాల్లో పూజించి ఆకులను ఒకరికి ఒకరు పంచుకుంటు ఆలాయి బలాయి చేసుకుంటూ దసరా శుభాకాంక్షలు చెప్పుకున్నారు. లింగంపేటలో దసరా సందర్భంగా నూతన జెండాను ఏర్పాటుచేశారు. రావణ దహనాన్ని ఘనంగా నిర్వహించారు.

దోమకొండ(బీబీపేట): విజయ దశమి(దసరా) పర్వదినం సందర్భంగా దోమకొండ, బీబీపేట మండలాల్లోని ఆయా గ్రామాలలో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. నూతన వస్త్రాలు ధరించి ఆలయాల్లో పూజలు నిర్వహించారు. వివిధ గ్రామాలలో ప్రత్యేక అధికారులు జెండాను ఎగురవేశారు. సాయంత్రం జంబి చెట్టుకు పూజలు నిర్వహించారు. గ్రామాల్లో ప్రజలు ఒకరికొకరు అలింగనం చేసుకుంటూ దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. దోమకొండలో ప్రత్యేక అధికారి, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ బురుజు వద్ద జెండాను ఎగురవేశారు.

దోమకొండ పోలీసు స్టేషన్‌లో

మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్‌లో శనివారం విజయ దశమి(దసరా) పర్వదినం సందర్భంగా ఎస్సై డి. ఆంజనేయులు ఆయుధపూజ నిర్వహించారు. అనంతరం పోలీసు వాహనాల వద్ద గుమ్మడి కాయ కొట్టి పూజలు చేశారు. కార్యక్రమంలో ఏఎస్సై సుబ్రహ్మణ్యచారీ, హెడ్ కానిస్టేబుల్ రమేష్, శ్రీధర్, సంజీవరావు, పీసీలు సంజీవ్, కిరణ్, రమేష్, చంద్రకాంత్,వెంకటేష్, ఖాజా, ఓంకార్, స్వామి తదితరులున్నారు.

నాగిరెడ్డిపేట : మండలంలోని వివిధ గ్రామాలలో విజయదశమి (దసరా) ఉత్సవాలను శనివారం నాడు మండల ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. దసరా పండుగ సందర్భంగా నూతన వస్త్రాలను ధరించి గ్రామ పొలిమేరలకు వెళ్లి శుభ సూచికమైన పాలపిట్టను దర్శించుకున్నారు. అనం తరం జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండుగ సందర్భంగా కుల మతాలకతీతంగా దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఆత్మకూర్ గ్రామంలో దసరా ఉత్సవాల్లో భాగంగా స్థానిక కళాకారులు కోలాటం ఆడుతూ పాడుతూ జడకొప్పు వేశారు. స్థానిక మాజీ జడ్పీటీసీ మనోహర్ రెడ్డి కళాకారులతో కలిసి జడకొప్పు ఆడారు.

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి డివిజన్ కేంద్రంలో శనివారం రాత్రి దసరా ఉత్సవాలు ఘనంగా జరిగాయి. మున్సిపల్ పరిధిలోని లింగారెడ్డి పేట్ హనుమాన్ ఆలయం ఆవరణలో భారీ రావణ సురుని కటౌట్ పెట్టి చుట్టూ బాంబులతో రావణ దహనం నిర్వహించారు. గాలిలో బెలూన్ దీపాలు విడిచి, యువతులు నృత్యాలు చేశారు. ఎల్లారెడ్డి రామాలయం, వేణుగోపాల స్వామి ఆలయం, సాయి శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. అన్ని ఆలయాల్లో జమ్మిచెట్లకు పూజలు చేశారు.

ఆర్యసమాజ్ ఆధ్వర్యంలో..

- హాజరైన రాష్ట్ర ఆచార్యులు ప్రియదత్త శాస్త్రీజీ
- శోభాయాత్రలో పాల్గొన్న మాజీ ఎంపీ బీబీ పాటిల్

మద్నూర్, అక్టోబరు 13: ఉమ్మడి మద్నూర్ మండలంలో అనవాయితీగా వస్తున్న విజయదశమి వేడుకలు ఆర్యసమాజ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. మద్నూర్ మండల కేంద్రంలోని ఆర్య సమాజ్ నుంచి సాయంత్రం శోభయాత్ర ప్రారంభమైంది. ఈ శోభాయాత్రలో రాష్ట్ర ఆర్య సమాజ్ పండితులు ఆచార్య ప్రియ దత్త శాస్త్రిజీ గుర్రంపై కూర్చుని ఓంకార జెండాను ధరించారు. శోభా యాత్రలో జహీరాబాద్ పార్ల మెంట్ మాజీ ఎంపీ బీబీ పాటిల్ పాల్గొన్నారు. ఆర్య సమాజ్ నుంచి ప్రారంభమైన శోభాయాత్రలో మాజీ సర్పంచ్ సురేష్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొని సుమారు కిలో మీటర్ దూరంలో ఉన్నఎల్లమ్మ గుట్టకు చేరుకున్నారు. ఎల్లమ్మ గుట్ట ప్రాంతంలో హాజరైన వేలాది మంది భక్తులనుద్దేశించి పండిత్ ఆచార్య ప్రియ దత్తా శాస్త్రిజీ మాట్లాడుతూ ధర్మాన్ని రక్షిస్తే ధర్మం మనల్ని కాపాడుతుందని అన్నారు. ప్రతీ ఒక్కరు గుర్తు పెట్టుకోవాల్సింది. ధర్మ రక్షణ అనే ప్రథమ కర్తవ్యంగా భావించాలని సూచించారు. హిందూ సమాజంలో సంఘటితంగా ఉండాలని అప్పుడే మనం అనుకున్నది సాధించగలుగుతామని గుర్తుచేశారు. ఆర్య సమాజ్ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది నిర్వహించే విజయదశమి వేడుకల్లో



మద్నూర్‌లో రావణ దహన కార్యక్రమం

ఈసారి తాను పాల్గొనడం గ్రామస్థులు తనకు ఇచ్చిన గౌరవమన్నారు. ఇదేవిధంగా ప్రతీ ఏడాది విజయ దశమి వేడుకలు ఘనంగా జరుపుకోవాలన్నారు. అనంతరం రావణ ప్రతిమకు నిప్పంటించి దహనం చేశారు. రావన దహన సమయంలో చిన్నా, పెద్ద కేరింతలతో ఎల్లమ్మ గుట్ట ప్రాంతం మార్మోగింది. ప్రజలు శమి వృక్షానికి పూజలు నిర్వహించి ఒకరి నొకరు పంచుకుని దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

గ్రామాల్లో మొదలైన స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి

- సేవా కార్యక్రమాలను ప్రారంభించిన ఆశావహులు
- ఆసక్తి చూపుతున్న యువత

భిక్కనూరు, అక్టోబరు 13: రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించనున్న నేపథ్యంలో గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి మొదలైంది. ప్రస్తుతం ఏ నోట విన్నా ప్రస్తుతం పంచాయతీ ఎన్నికలు, ఎన్నికల జాతర గురించే. మారుతున్న కాలానికి అనుగుణంగా గ్రామాల్లో అభివృద్ధి అంతగా జరగడం లేదని ఈ సారి తాము నిలబడి గ్రామాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శంగా చేస్తామని ఇప్పటికే యువకులు, పార్టీల పరంగా ఇప్పటికే గ్రామాల్లో చాలా అభివృద్ధి చేశామని ఆయాపార్టీలకు చెందిన ఆశావహులు ప్రచారాన్ని మొదలుపెట్టి రాజకీయాన్ని వేడెక్కిస్తున్నారు. ముఖ్యంగా పార్టీలకు అతీతంగా పోటీ చేస్తామని తాము గెలిస్తే గ్రామంలో ఫలానా అభివృద్ధి కార్యక్రమాలను చేస్తామని, అర్హులైనా వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే అన్నిపథకాలు సద్వినియోగం అయ్యేలా కృషి చేస్తామని, ఎలాంటి కరప్షన్ లేకుండా పాలనా కొనసాగుతుందని ప్రజలకు ఇప్పటి నుంచి భరోసా కల్పిస్తున్నారు. యువకులు రాజకీయం మొదలుపెట్టి పోటీకి సై అంటుండడంతో ఇప్పటివరకు అన్ని పార్టీలలో పెద్దలీడర్లుగా కొనసాగుతున్న వారు, కొత్తగా పోటీచేయాలనుకుంటున్న ఆశావహులు తలలు పట్టుకుంటున్నారు. సర్పంచ్‌లుగా, ఎంపీటీసీ లుగా పోటీ చేసేందుకు అస్త్రాలను సిద్ధం చేసుకుంటున్న వారికి ఈ సారీ ఎన్నిడబ్బులు ఖర్చు చేసిన పోటీ మాత్రం యువకులతో తీవ్రంగా ఉండనున్నట్లు మాత్రం స్పష్టమవుతుంది. యువకుల నుంచి పోటీ తప్పదని స్పష్టం కావడంతో రాజకీయాల్లో కొనసాగుతున్న ఆశావాహులు గ్రామాల్లో విందు రాజకీయాలను, ఓదార్పు రాజకీయాలను మొదలు పెట్టారు. గ్రామంలో ఎవరైనా మరణించిన, శుభ కార్యాలు ఉన్న ఆ ఇంటిలో వాలిపోయి అన్ని కార్యక్రమాల్లో పాలు పంచుకుంటూ అష్టకష్టాలు పడుతూ వారి మన్ననలను పొందెందుకు కష్టపడుతున్నారు.

ప్రతీ అవకాశం సద్వినియోగం చేసుకోవాలి

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఉత్సాహం చూపుతున్న వారు ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రజల్లోకి చొచ్చుకెళ్తున్నారు. ఇటీవలి కాలంలో గణపతి, దేవి నవరాత్రి ఉత్సవాల్లో యూత్ క్లబ్‌లకు చందాలను రాడం, తరుచూ గణేష్, అమ్మవారి మండపాలను సందర్శించడం, అన్నదానాలకు సహాకరించడం, నిరుపేదలకు ఆర్థిక సహాయం చేయ్యడం, గ్రామ పంచాయతీలకు ప్రజలకు ఉపయోగపడే విధంగా వాటర్‌ప్లాంట్‌ల వితరణతో పాటుగా ఇతరితర వాటిని విరాళంగా అందజేయడం, ప్రతీ కార్యక్రమంలో ముందుండటం లాంటివి చేస్తున్నారు. దసరా పండుగను పురస్కరించుకుని వివిధ రకాల కార్యక్రమాలను చేస్తూ ప్రజలను మచ్చిగా చేసుకునే పనిలో పడ్డారు.

సోషల్ మీడియాకు ఎక్కువ ప్రాధాన్యం...

నేటిరోజుల్లో జేబులో డబ్బులు లేకున్నా ప్రతి ఒక్కరికి మాత్రం ఆడ, మగ తేడా లేకుండా సెల్ ఫోన్ తప్పనిసరైంది. దీంతో యువకులు సోషల్ మీడియాను ఎక్కువగా వాడుకుంటున్నారు. ప్రతి రోజు ఉదయం నుండి మొదలు అర్ధరాత్రి వరకు రాజ కీయంపై చర్చలు పెడుతూ, గ్రూప్ చాటింగ్‌లు చేస్తూ, స్టేటస్‌లు పెట్టుకుంటూ యువకులు రాజకీయాల్లో వచ్చేలా ప్రత్యేక కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. ఇక నుంచి గ్రామాల్లో అవినీతి రహిత పాలన, అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలంటే యువకులు రాజకీయాల్లో రావాలనే కొటేషన్లు ప్రస్తుతం సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్నాయి.

ఫ్లెక్సీల ట్రెడింగ్..

రాజకీయాల్లో మార్పు రావాలంటే యువకులు రాజకీయాల్లోకి రావాలని, ఏరికోరి కురగాయలను కొనుక్కునే మనము ఐదు సంవత్సరాలకు ఒక్కసారి వచ్చే ఎన్నికలలో మంచి నాయకుడిని ఎందుకు ఎన్నుకుంటలేమని, రాజకీయాలు ఒక్కరి సొత్తు కావని, యువకులు రాజకీయాల్లోకి రావాలని, కులరాజకీయాలను ప్రోత్సహించే వారిని కాకుండా గ్రామాలను అభివృద్ధి చేసేవారిని ఎన్నువాలని, ఇలా చాలా కొటే షన్లతో కూడిన ఫ్లెక్సీలను జిల్లాలోని ఆయా గ్రామాల్లో యువకులు చౌరస్తాల వద్ద ఏర్పాటు చేస్తున్నారు. ఆ ఫ్లెక్సీ లను ఫోటోలను తీసి చాలామంది వాట్సప్ స్టేటస్ లుగా పెట్టుకుంటున్నారు.

ఖర్చులకు వెనుకాడడం లేదు..

ఆశావాహులు ఇప్పటినుంచే విరివిగా సేవా కార్యక్రమాలను చేస్తూ విరివిగా డబ్బులను ఖర్చు చేస్తున్నారు. అసలు ఖర్చులకు వెనుకాడటం లేదు. ముఖ్యంగా సేవా కార్యక్రమాలకు ఇప్పటి నుంచే లక్షల్లో ఖర్చు చేస్తున్నారు. ఇటీవల జరిగిన గణేష్, దేవి నవ రాత్రులకు ఒక్కో అశావహులు లక్షల్లో చందాలను అప్పజెప్పినట్లు సమాచారం. చందాలతో పాటుగా అన్నదానాలను నిర్వహించారు. గ్రామాల్లో ఎవరైనా మరణించిన వారికి ఆర్థిక సహాయాలను అందించడం, శుభ కార్యాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. యువతకు క్రీడా పోటీలను నిర్వహించడం లాంటివి చేస్తున్నారు. మరి కొందరు రిజర్వేషన్లు అన్ని కలిసొస్తేనే పోటీ చేద్దామని అప్పటి వరకు సైలెంట్ ఉందామని నిర్ణయించుకన్నట్లు సమాచారం. ఏది ఏమైనా ఈ సారి స్థానిక సంస్థల ఎన్నికలు రసవత్తరంగా, ఎక్కువగా ఖర్చుతో ఉండ నున్నాయి.

నూతన ఉపాధ్యాయులకు సన్మానం



నూతన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న మిత్రులు

రాజంపేట, అక్టోబరు 13: మండలంలోని కొండాపూర్ గ్రామంలో డీఎస్సీ ఫలితాల్లో బోగారి శ్రీనివాస్, మంత ప్రవీణ్‌కుమార్‌లు ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా 1999-2000 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన తన మిత్రులు ఆదివారం వారిని సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఒడిదుడుకులు ఒత్తిళ్లు భరించి గతంలో పలుసార్లు డీఎస్సీ ప్రయత్నించిన రాకపోవడంతో నిరాశ చెందకుండామళ్లి ప్రయత్నించి ఎస్‌జీటీ పోస్టులు సాధించారని తెలిపారు. అలాగే సదాశివనగర్ మార్కెట్ కమిటి డైరెక్టర్‌గా పెద్దబాలరాజు ఎన్నిక కావడంతో ఆనందం వ్యక్తం చేస్తు ఆయనను సైతం సన్మానించారు. ఈ కార్యక్రమంలో సాయిలు, స్వామి, మల్లేష్, కాంతారావు, భాస్కర్, సిద్దయ్య, ఈశ్వర్ పాల్గొన్నారు.

షబ్బీర్‌అలీని కలిసిన దోమకొండ కాంగ్రెస్ నాయకులు



షబ్బీర్‌అలీకి దసరా శుభాకాంక్షలు తెలుపుతున్న దోమకొండ కాంగ్రెస్ నాయకులు

దోమకొండ, అక్టోబరు 13: విజయ దశమి పండుగ సందర్భంగా ఆదివారం ప్రభుత్వ సలహదారుడు షబ్బీర్‌అలీకి దోమకొండ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా షబ్బీర్‌అలీ మాట్లాడుతూ ప్రజలంత పిల్లపాపలతో సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుడిని కోరుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అద్యక్షుడు అనంత్‌రెడ్డి, ఇంద్రకరణ్‌రెడ్డి, రావులపల్లి నర్సారెడ్డి, డీసీసీ జనరల్ సెక్రటరీ తాటిపల్లి శ్రీకాంత్, తదితరులున్నారు.

దోమకొండలో 100 పడకల ఆస్పత్రి త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలి

దోమకొండలో ప్రస్తుతం ఉన్నటువంటి 30 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా మార్చుటకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ సలహదారుడు షబ్బీర్‌అలీకి ఆదివారం దోమకొండ మాజీ జడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్ వినతి పత్రం అందజేశారు. 100 పడకలుగా మార్చుటకు ఆర్థికశాఖ ఫైనాన్స్ అనుమతి పొందినందున పరిపాలన ఉత్తర్వులు మంజూరు చేయించి పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని షబ్బీర్‌అలీని కోరారు. స్పందించిన ఆయన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు ఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి విషయాన్ని తీసుకెళ్లి త్వరలోనే 100 పడకలుగా మార్చుటకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో అండెం శంకర్‌రెడ్డి, పట్టణ అద్యక్షుడు సీతారాం మధు, అబ్రబోయిన రాజేందర్ పాల్గొన్నారు.

భూంపల్లిలో అలయ్ బలయ్

సదాశివనగర్, అక్టోబరు 13: మండలంలోని భూంపల్లి గ్రామంలో ఆదివారం పడిగెల వారి కుటుంబం ఆధ్వర్యంలో ఘనంగా అలయ్‌బలయ్ కార్యక్రమం నిర్వహించారు. ప్రతీ ఏడాది దసరా మరుసటి రోజు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మాజీ జడ్పీటీసీ పడిగెల రాజేశ్వర్‌రావు తెలిపారు.

సదా మీ సేవలో...

పత్రిక సరఫరాలో మీకు ఏమైనా ఇబ్బందులు ఉన్న యెడల ఈ దిగువ పేర్కొన్న ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు..

కామారెడ్డి - ఎల్లారెడ్డి 90322 16482

అసిస్టెంట్ సర్క్యులేషన్ మేనేజర్ : 99854 11454

బ్రాంచ్ మేనేజర్ సెల్: 99854 11451

సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి

శాంతి - దేవర
దర్శన్ - మార్టిన్, మా నాన్న సూపర్ హీరో
ప్రియా 35 - విశ్వం
ప్రియా 70 - విరయన్

బాన్సువాడ

మహేశ్వరి - దేవర
వెంకటేశ్వర - సత్యం సుందరం

చికెన్ ధరలు



రకం		లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	140	180	200
వెన్‌కాబ్(కిలో)	:	130	160	190





దోమకొండలో కలుసుకున్న పూర్వ విద్యార్థులు

అపూర్వం.. విద్యార్థుల సమ్మేళనం

దోమకొండ, అక్టోబరు 13: మండల కేంద్రంలోని త్రివేణి పాఠశాలలో 1995-96 పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం విజయదశమి సందర్భంగా చాముండేశ్వరీ ఆలయం ఆవరణలో ఆత్మీయంగా కలుసుకున్నారు. గత 28 సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో ఒకరికొకరు అలింగనం చేసుకుని సంతోషంగా గడిపారు. పూర్వ విద్యార్థులు ఉస్మానియా ఆసుపత్రి వైద్యుడు సత్యపాల్‌రెడ్డి, సాఫ్ట్వేర్, సమాజ సంఘ సేవకుడు దేవరగట్టు బాలప్రసాద్, సాఫ్ట్వేర్ ఇంజనీర్ ముదాం గంగరాజు, కండక్టర్ కర్రోల్ల శ్యాంసుందర్‌గౌడ్, దోమకొండ మాజీ ఉప సర్పంచ్ బొరెడ్డి కిషన్‌రెడ్డి, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వరగంల్ మేనేజర్ కుంచాల రమేష్, కానుగంటి శంకర్, ప్రసాద్, సురేష్, లెక్చరర్ స్వామిగౌడ్, సీసీ శ్రీనివాస్, టీచర్ వహీద్ పాషా, సంతోష్‌రెడ్డి, శ్రీనివాస్, వెంకటస్వామి తదితరులున్నారు.

లక్కీడ్రా విజేతలకు బహుమతుల అందజేత



విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

ఎల్లారెడ్డి, అక్టోబరు 13 : ఎల్లారెడ్డి మండలంలోని మాచాపూర్ గ్రామంలో ఉన్న బీటీఆర్ గ్యాస్, ఫిల్లింగ్ స్టేషన్‌లో దసరా ఉత్సవాలలో భాగంగా లక్కీ డ్రా ద్వారా విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్లారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కర్మ సాయిబాబా, మాజీ జడ్పీటీసీలు ఉషాగౌడ్, జడ్పీటీసీ మనోహర్‌రెడ్డి, సామెల్, మాజీ సర్పంచ్ బాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రాజ్ మోహన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవీందర్, వినోద్ రెడ్డి, నాగం గోపి కృష్ణ, మాచాపూర్ సర్పంచ్ పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి పోలీస్‌స్టేషన్‌లో ఘనంగా ఆయుధ, వాహన పూజలు



కళ్యాణి గ్రామంలో జమ్మి చెట్టుకు పూజలు చేస్తున్న దృశ్యం

ఎల్లారెడ్డి, అక్టోబరు 13 : ఎల్లారెడ్డి డివిజన్ కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో శనివారం విజయదశమి పండుగను పురస్కరించుకుని దుర్గామాత పూజతో పాటు వాహనాలు, ఆయుధ పూజ నిర్వహించారు. ఎల్లారెడ్డి నీలకంఠేశ్వరాలయం పూజారి సంగప్ప, స్థానిక ఎస్సై బొజ్జ మహేష్‌తో ఈ పూజలు శాస్త్రోక్తంగా జరిపించారు. ముందుగా పోలీస్‌స్టేషన్ వాహనాలను, తరువాత ఆయుధాలు దుర్గామాత పటం ముందు పెట్టి పూజలు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

రైస్‌మిల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడికి సన్మానం



జనగామలో రాజేంద్రప్రసాద్‌ను సన్మానిస్తున్న స్వాములు

దోమకొండ, (బీబీపేట) అక్టోబరు 13: బీబీపేట మండలంలోని జనగామ గ్రామంలో గల దుర్గమాత మండపాన్ని ఆదివారం కామారెడ్డి జిల్లా రైస్‌మిల్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గమాత స్వాములు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగామ గ్రామంలో భారీ సెట్టింగ్‌తో దుర్గమాత మండపం ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. ఇందుకు సహకరించిన దాతలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో స్వాములు కప్పెర రవీందర్‌రెడ్డి, మట్ట శ్రీనివాస్, సంతోష్, సైదుగారి ఆశోక్‌గౌడ్, సుమన్‌గౌడ్, శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

CLASSIFIEDS

అమ్మబడును

గూపన్‌పల్లి గ్రామం ప్రక్కన కేషాపూర్ గ్రామంలో రైతు వేదిక ప్రక్కన 33 Ft రోడ్డు అనుకొని 1.5 ఎకరం, బోర్‌తో స్థలం అమ్మకానికి కలదు. సంప్రదించండి : 9908805334 AJZ

అమ్మబడును

నిజామాబాద్, మారుతినగర్ వెనుక న్యూ హౌజింగ్ బోర్డ్‌కు ఎదురుగా లేఅవుట్ గల ఈస్ట్, సఫుత్ 312 గజముల మరియు సౌత్‌ఫేస్ 306 గజముల రెండు ప్లాట్లు అమ్మబడును. సంప్ర : 9493711066 AJZ

CHANGE OF NAME

I, KOTTE KIRAN KUMAR S/O KOTTE GANGADHAR M/O KOTTE SARSWATHI (OLD NAME) R/O H.NO: 11-1-1928/9/KK, GANGASTHAN PHASE -1, NEAR HOUSING BOARD, KANTESHWAR, NIZAMABAD, TS. I HAVE CHANGED MY SURNAME AS KOTTI KIRAN KUMAR S/O KOTTI GANGADHAR M/O KOTTI SARASWATHI (NEW NAME) AJZ

CHANGE OF NAME

I, NARSAVVA KURAMA (OLD NAME), H.NO. 3-145-1, (VI) LOLAM, (M) INDALWAI (DIST) NIZAMABAD T.S. HAVE CHANGED MY NAME AS KOORA NARSAVVA W/O KOORA SAYANNA (NEW NAME) AJZ

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

-: సంప్రదించవలసిన నెంబరు :-
కామారెడ్డి : 9985411453